అర్హతే ప్రామాణికం..అందరికీ సంక్షేమం

జిల్లాలో 1820 మందికి రూ.2.62 కోట్ల లబ్ధి

విశాలాంధ్ర-విజయనగరం: అర్హతే ప్రామాణికంగా జల్లెడ పట్టి మరీ లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందిస్తోంది. వివిధ కారణాలవల్ల సంక్షేమ పథకాలు అందకుండా మిగిలిపోయిన లబ్ధిదారులను గుర్తించి వారికి ప్రతీ ఆరునెలలకు ఒకసారి వివిధ పథకాలను మంజూరు చేస్తోంది. అర్హత ఉన్నవారు ఏ ఒక్కరు కూడా పథకాలకు దూరం కాకూడదన్నది ప్రభుత్వ ఉద్దేశం. ఇలా ఇప్పటివరకు ఐదు సార్లు ప్రభుత్వం మిగిలిపోయిన లబ్ధిదారులకు పథకాలను విడుదల చేసింది. దానిలో భాగంగా జిల్లాకు చెందిన 1820 మంది లబ్ధిదారులకు సుమారు రూ.2.62 కోట్లు విలువైన పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి శుక్రవారం విడుదల చేశారు. తాడేపల్లిలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యక్ష ప్రసారం చేశారు. జిల్లా నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ నాగలక్ష్మి, డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి పాల్గొన్నారు. జిల్లాలో బిసి కార్పొరేషన్ పరిధిలో వైఎస్ఆర్ ఇబిసి నేస్తం క్రింద 60 మందికి రూ.9లక్షలు, వైఎస్ఆర్ కాపునేస్తం క్రింద 25 మందికి రూ.3.75 లక్షలు, జగనన్న చేదోడు క్రింద 718 మందికి రూ.71.80 లక్షలు, రవాణా శాఖ ద్వారా వైఎస్ఆర్ వాహనమిత్ర పథకం క్రింద

117 మందికి రూ.16.60 లక్షలు, మత్స్యశాఖ పరిధిలో మత్స్యకార భరోసా పథకం క్రింద 44 మందికి రూ.4.40 లక్షలు, విద్యాశాఖ ద్వారా జగనన్న అమ్మ ఒడి పథకం క్రింద 780 మందికి రూ.1.10 కోట్లు, చేనేత జౌళిశాఖ ద్వారా వైఎస్ఆర్ నేతన్న నేస్తం పథకం క్రింద ఒక్కరికి రూ.0.24లక్షలు, సాంఘిక సంక్షేమం ద్వారా వైఎస్ఆర్ కల్యాణ మస్తు, షాదీ తోఫా పథకం క్రింద 75 జంటలకు రూ.45.95లక్షలు నగదును నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమ చేశారు. దీనికి సంబంధించి మొత్తం 1820 లబ్దిదారులకు రూ.2కోట్ల, 62లక్షల, 13వేల విలువైన చెక్కును జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణ చక్రవర్తి, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ అధికారి నిర్మలాదేవి, బిసి కార్పొరేషన్ ఇడి పెంటోజీరావు, ఇతర అధికారులు, వివిధ కార్పొరేషన్ల ప్రతినిధులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

తెరుచుకున్న అంగన్వాడి కేంద్రాలు

విశాలాంధ్ర-భోగాపురం: మండల పరిధిలో అమతం రావివలస గ్రామ పంచాయతీ పరిధి లో ఉన్న ఆరు అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు శుక్రవారం సమ్మె నుంచి వైదొలగి కేంద్రాలు తెరిచారు. కలెక్టర్ ఇచ్చిన నోటీసులకు స్పందించిన అమతం రావివలస గ్రామ పంచాయతీ అంగన్వాడీ కార్యకర్తలు కేంద్రాలు తెరుచుకుని పిల్లలకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించారు. తెరుచుకున్న అంగన్వాడీ కేంద్రాలకు ఎస్.ఐ కృష్ణమూర్తి అధ్వర్యంలో బందోబస్తు కల్పించారు. దీంతో మండలంలో గత కొన్నిరోజులుగా మండల కేంద్రం లో సమ్మె నిర్వహిస్తున్న మిగతా కార్యకర్తలు దీన్ని తీవ్రంగా పరిగణించారు. సమ్మెలో ఉన్న అంగన్వాడీలు దీన్ని తీవ్రంగా ప్రతిఘటించడానికి సిద్ధమవుతున్నట్టు సమాచారం.

ఓనె మగ్గూరులో ఆంజనేయ విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర-వంగర: మండలంలో కొత్తగా ఇటీవల ఏర్పాటు చేసిన ఆంజనేయ విగ్రహాన్ని సర్పంచ్ పి.రమేష్, గ్రామపెద్దలు శుక్రవారం ప్రతిష్ఠించారు. విగ్రహావిష్కరణ గత మూడు దినాలుగా ఆంజనేయ విగ్రహం వద్ద వేదపండితులతో పూజలు చేయించారు. అనంతరం గ్రామంలో భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటుచేశారు. 2వేల వరకూ భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అంగన్వాడీల పోరాటానికి అండగా టీడీపీ

మాజీమంత్రి సుజయకృష్ణ రంగారావు

విశాలాంధ్ర-బొబ్బిలి : అంగన్వాడీల పోరాటా నికి టీడీపీ అండగా ఉంటుందని మాజీ మంత్రి సుజయకృష్ణ రంగారావు అన్నారు. అంగ న్వాడీల పోరాటానికి శుక్రవారం మాజీమంత్రి, టీడీపీ నాయకు లు మద్దతు ప్రకటించారు. అంగ న్వాడీల నిరసన శిబిరాన్ని టీడీ పీ నాయకులతో కలిసి మాజీ మంత్రి సుజయకృష్ణ రంగారావు సందర్శించి మద్దతు ప్రక టించారు. ఈసందర్భంగా టిడిపి మాజీ మంత్రి మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఎ న్నికల సమయంలో లబ్ది కోసం హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు అమలు చేయకపోవడం అన్యాయ మన్నారు. ఎన్నికల హామీను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం, ముఖ్యమంత్రిపై ఉందన్నారు. ఐదేళ్ల సమయం లో అంగన్వాడీలు సమస్యను పట్టించుకోకపోవడం అన్యాయ మన్నారు. తాడేపల్లి ప్యాలస్ నుంచి బయటకు రాని సీఎం ఎన్నికల్లో బయటకు రావడం తప్పనిసరి పరిస్థితుల్లో అంగ న్వాడీలు బయటకు వచ్చారని అన్నారు. ఇసుక అక్రమ తవ్వకా లు, జగనన్న కాలనీ పేరుతో ముఖ్యమంత్రి, మంత్రులు జేబు లు నింపుకొంటున్నారని విమర్శించారు సీఎం జగన్మోహన్ రెడ్డికి పరిపాలనచేతకాదని ఆరోపించారు. దోపిడీని ఆపితే అంగన్వాడీల సమస్యలను పరిష్కరించవచ్చునన్నారు. ప్రజలు, ఉద్యోగులు, కార్మికులు, రైతుల్లో అసంతృప్తి వచ్చిం దన్నారు. అంగన్వాడీలు, మున్సిపల్, సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు సహకరించకుండా ఐదేళ్లు పాలన చేశారా...? అని ప్రశ్నించారు. అంగన్వాడీలను తొలగించే హక్కు ఎవరికి లేదన్నారు. అంగన్వాడీలకు టీడీపీ అండగా ఉంటుందని చెప్పారు. ఒక్కసారి మోస పోవడం సహజం, రెండోసారి మోసపోకుండా వైసీపీకు బుద్ధి చెప్పాలని కోరారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించిన తర్వాత అంగన్వాడీల సమస్య లను టీడీపీ ప్రభుత్వం పరిష్కరి స్తుందని చెప్పారు.మూడు నెల ల్లో టీడీపీ ప్రభుత్వం అధికారం లోకి వస్తే అంగన్వాడీల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీల సమ స్యలను సిఐటియు జిల్లా అ ధ్యక్షులు పి.శంకరరావు వివరిం చారు.. ఆయనతో టీడీపీ సీనియర్ నాయకులు రౌతు రామమూర్తి, టీడీపీ పట్టణ, మండల అధ్యక్షులు రాంబార్కి శరత్, వి.సత్యనారాయణ, కౌన్సిలర్లు, సర్పంచులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

అనుమానంతో భార్యపై హత్యా యత్నం

మూడురోజుల తర్వాత ఆత్మహత్య చేసుకున్న భర్త

బల్లంకి గ్రామంలో జరిగిన దారుణ ఘటన

విశాలాంధ్ర-వేపాడ: మండలం లోని బల్లంకి గ్రామంలో దారుణ ఘటన చోటుచేసుకుంది. భార్య పై అనుమానంతో హత్యాయత్నా నికి పాల్పడిన భర్త మూడు రోజుల తర్వాత అనూహ్యరీతిలో ఆత్మహత్యకు పాల్పడడం మండలంలో సంచలనం కలిగించింది. వల్లంపూడి పోలీసులు, స్థానికులు అందించిన వివరాల మేరకు బల్లంకి గ్రామానికీ చెందిన చెల్లుబోని ఈశ్వరరావు, గంగ భార్యాభర్తలు కాగా వీరికి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నారు. కొన్నేళ్ళపాటు అన్యోన్యంగా సాగిన వీరి కాపురం పిల్లలు పుట్టిన తర్వాత ఆరేడు ఏళ్లుగా భార్యాభర్తల మధ్య కలతలు రేగాయి. అనేకసార్లు గొడవలు పడగా పెద్దలు రాజీ కుదర్చారు. అప్పటి నుండి కలసి మెలసి ఉంటూ కూలీ పనులు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. అయితే గత కొంత కాలంగా భర్త ఈశ్వరరావు ఏ పని చేయకుండా ఖాళీగా ఉంటూ భార్య సంపాదనపై ఆధారపడి జీవిస్తూ తాగుడికి బానిసగా మారాడు. అయినప్పటికీ భార్య గంగ భర్తకి వంట చేసి పెట్టి కూలీ పనులకు పోయేది. ఈ క్రమంలో భార్యపై అనుమానం పెంచుకొని మరలా గొడవలు పడుతూ ఈ నెల 2వ తేదీన అర్ధరాత్రి ఇనప రాడ్డుతో భార్య తలపై విచక్షణా రహితంగా బాదడమే కాకుండా కత్తితో పీక కోసి శరీరమంతా తీవ్రంగా గాయపరిచాడు. ఇరుగు పొరుగు వారు చూసి తీవ్రంగా గాయపడ్డ ఆమెను కె కోటపాడు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. ఆమె తలపై తీవ్ర గాయాలు కావటంతో వైద్యులు సుమారు 60కుట్లు వేసి మెరుగైన వైద్యం కోసం విశాఖ కేజీహెచ్ కు రిఫర్ చేశారు. ఈశ్వరరావు మూర్ఖత్వాన్ని గ్రామస్తులు, బంధువులు ఖండించడంతో మరుసటి రోజు సమీపంలోని నందల నూతిలో దూకేయగా గ్రామస్తులు చూసి బావి నుండి బయటకు తీశారు. జరిగిన హత్యాయత్నంపై అందిన సమాచారం మేరకు వల్లంపూడి పోలీసులు ఈశ్వరరావుపై కేసు నమోదు చేశారు.కాగా పోలీసులు అరెస్ట్ చేస్తారన్న భయమో లేక జీవితంపై విరక్తి చెందో తెలీదు గాని శుక్రవారం ఉదయం 7.30 గంటల సమయంలో గ్రామంలోని రక్షిత మంచినీటి పథకంపైకి ఎక్కి కిందికి దూకేయగా అక్కడికక్కడే ఈశ్వరరావు మృత్యువాత పడ్డాడు. ఈ మేరకు మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అలాగే పోస్ట్ మార్టం నిమిత్తం ఎస్ కోట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా మృతుడు ఈశ్వరరావు, గంగ దంపతులకు కుమారుడు లోకేష్, కుమార్తె రేవతి వున్నారు.

నగరవనాలతో ఆహ్లాదం : సీసీఎఫ్ శ్రీకంఠనాథరెడ్డి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న నగరవనాలతో నగరవాసులకు ఆహ్లాదం అందడంతో పాటు అడవులపట్ల అవగాహన కలుగు తుందని అటవీశాఖ ముఖ్య సంరక్షణ అధికారి(సీసీఎఫ్) ఎస్ శ్రీకంఠనాథ్ రెడ్డి చెప్పారు. సారి పిల్లి సెంట్రల్ నర్సరీలో అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నగరవనాన్ని డిఎఫ్‌ఓ ఎస్ వెంకటేష్ తో కలిసి శుక్రవారం ఆయన సందర్శించారు. సందర్శకులకు అందుబాటులోకి తీసుకొచ్చిన సందర్శన క్షేత్రం, చిల్డ్రన్ పార్కు, వాకింగ్ ట్రాక్ తదితరాలను పరిశీలించారు. కొత్తగా నిర్మించబోయే ముఖద్వారం(ఆర్చ్) గురించి వివరాలను డిఎఫ్‌ఓను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులను నగరవాసులకు చేరువ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం నసగవనాలను అందుబాటులోకి తీసుకొస్తుందన్నారు. నగరవనంతో ఆహ్లాదంతో పాటు ఆరోగ్యాన్ని అందించడం లక్ష్యమని చెప్పారు. ఎప్పుడూ బిజీగా గడిపే నగర ప్రజలు తీరిక సమయాల్లో రోజంతా గడిపేలా తీర్చిదిద్దుతున్నట్లు సీసీఎఫ్ తెలిపారు. ఇప్పటికే సారిపల్లి సెంట్రల్ నర్సరీలో నగరవనం అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. అవకాశాన్ని నగర ప్రజలు వినియోగించుకోవాలని ఆయన సూచించారు.విజయనగరం ప్రజల కోసం డెంకాడ మండలం బేతనాపల్లి గ్రామం వద్ద మరో నగరవనం ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు సీసీఎఫ్ శ్రీకకంఠనాథ్ రెడ్డి తెలిపారు. 125 ఎకరాల్లో నగరవాసులకు అవసరమైన వాకింగ్ ట్రాక్, చిల్డ్రన్ పార్క్, హిల్ ట్రెకింగ్ తదితరాలను అందుబాటులోకి తీసు కొస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారులు బొత్స అప్పలరాజు, కెవిఎస్ రాజు, రాజాబాబు, సింధు, త్రినాథరావు, ప్రహ్లాదరావు, ఆంజనేయరాజు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన 98 డీఎస్సీ ఉపాధ్యాయునికి ఘన సన్మానం

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండల ఎంఆర్సి భవనంలో శుక్రవారం ఇటీవల రామయ్య వలసలో ఎస్జిటిగా పనిచేసే పదవి విరమణ పొందిన 98 డీఎస్సీ ఎంటీఎస్ ఉపాధ్యాయుడు సిహెచ్ రామచంద్ర రావు నాయుడు ని మండల విద్యాశాఖ అధికారులు చంద్రశేఖర రావు, ప్రసాదరావు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలతో ఉండాలని, సమాజ సేవకు అంకితం కావాలని ఆకాంక్షించారు.ఈ సన్మాన కార్యక్రమంలో98 డీఎస్సీ మండల ఎంటీఎస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డైట్ అధ్యాపక బృందం పాఠశాలలు సందర్శన

విశాలాంధ్ర-భోగాపురం: మండలంలో అప్పన్న పేట,ముక్కాం, ముక్కాం ఉన్నత పాఠశాలలను విజయనగరం డైట్ అధ్యాపక బృందం సందర్శించారు.పాఠశాలలో తరగతుల వారీగా విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులలో 80 శాతం మేర ప్రమాణాలు బాగున్నాయని ప్రశంసించి మిగతా 20 శాతం పిల్లలలో కూడా విద్యా ప్రమాణాలు పెంపుదలకు కృషి చేయాలనీ అన్నారు. అలాగే ఉపాధ్యాయులైన బి.గోపినాథ్,కె.శ్రీనివాసరావు,జి.నర్సింగరావులకు బోధనలో మెళుకువలను సూచించారు.ఈ కార్యక్రమంలో డైట్ కులు అధ్యాపకులు మాణిక్యం నాయుడు, జి.జి.ఎస్. నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు

బయట వ్యక్తులతో పనులు చేయిస్తూ కార్మికులను రెచ్చగొట్టడం సరికాదు

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ కార్మికులకి ఇచ్చిన హామీలు చేయమని అడిగితే చర్చల పేరుతో కాలయాపన చేస్తూ నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి అనుబంధం) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ముందు సమ్మె 2 వ రోజున మోకాళ్ళ మీద నిలబడి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా బుగత అశోక్ మీడియాలో మాట్లాడుతూ ఎన్నికల ముందు చేసిన పాదయాత్రలో మున్సిపల్ కార్మికుల పెండింగ్ సమస్యలు మొత్తం పరిష్కారం చేస్తానని, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇస్తానని, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులను పర్మినెంట్ చేస్తానని చెప్పిన జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఒడ్డు చేరాక తెప్ప తగలేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వ ప్రజాప్రతినిధులకి, పనికిమాలిన సలహాలు ఇస్తున్న సలహాదారులకి లక్షల్లో జీతాలు ఇస్తున్న ముఖ్యమంత్రికి పారిశుధ్య కార్మికులకి 26 వేలు ఇవ్వడానికి ఎందుకు చేతులు రావడం లేదని ప్రశ్నించారు. అందుకే హామీలు అమలు చేసేవరకు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి

ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె కొనసగిస్తామనీ అన్నారు. మున్సిపల్ కార్మిక సంఘం ఎఐటీయుసితో కలిసి ఇతర కార్మిక సంఘాల నాయకులతో ప్రభుత్వ పెద్దలు రెండు దఫాలుగా చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించడంలో ముందుకు పోనందున జనవరి 6 నుండి చేయాల్సిన సమ్మె జనవరి 3 నుండే సమ్మెలోకి పోతున్నామన్నారు. కరోనాను లెక్కచేయకుండా పనిచేసి మరణించిన కార్మికులకు 50 లక్షల ఎక్సగ్రేషియా ఇస్తామని ఇవ్వకుండా మోసం చేశారన్నారు. 2014 సం, కంటే ముందు ఉద్యోగాల్లో చేరిన కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నా 10,400 మంది మాత్రమే పర్మినెంట్ అవుతారన్నారు,35 వేల మంది ఉన్న మున్సిపల్ కార్మికులకు మాత్రం ద్రోహం చేశారన్నారు, రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని ఇప్పటికైనా నిలబెట్టుకొని మున్సిపల్ కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు, భారత దేశంలో ఓక్క కుటుంబం జీవించాలంటే 26 వేలు అవసరం అని ప్రభుత్వ లెక్కలు చెబుతుంటే రాష్ట్రంలో మాత్రం చాలీచాలని వేతనాలు ఇస్తున్నారన్నారు,మున్సిపల్ ఇంజనీరింగ్,పారశుద్ధ్య కార్మికులు అని తేడాలేకుండా 26 వేలు కనీస వేతనాలు ఇవ్వాలన్నారు, హాస్పిటల్స్, స్కూలల్లో పనిచేస్తున్న స్వీపర్స్, సెక్యూరిటీ గార్డులకి కేవలం 6 వేలు నుంచి 10 వేలు మాత్రమే వేతనం ఇస్తూ గొడ్డు చాకిరి చేపిస్తున్నారన్నరనీ మండిపడ్డారు. ఫుల్ టైమ్ వర్కర్లుగా గుర్తించి కనీస వేతనాలు ఇవ్వాలన్నారు, ఆప్కాస్ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారన్నారు, 62 సం,లు పూర్తి అయిన, అనారోగ్యం పాలైన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను తీసుకోవాలన్నారు, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులతో చర్చించి సమస్యలు పరిష్కరించాలన్నారు, లేదంటే ఈ సమ్మె మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఎస్. రంగరాజు, జిల్లా కార్యదర్శి బాలి గౌరి నాయుడు, యూనియన్ ప్రధాన కార్యదర్శి జలగడుగుల కామేష్, తుపాకుల శ్రీను, కళ్యాణ శ్రీను, దలాయ శ్రీను, మున్సిపల్ కాంట్రాక్ట్, పర్మినెంట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

డీలర్ కోసం ఎదురుచూస్తున్న గిరిజనులు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: పార్వతీపురం మండలంలో గల రావికోన గిరిజన పంచాయితీ నోవలస కొత్తవలస గిరిజనులు బియ్యం ఇచ్చే డీలర్ కోసం ఎదురుచూస్తున్నారు స్థానికుల వివరాల ప్రకారం రావికోన పంచాయతీలో సుమారు ఎనిమిది గ్రామాలు ఉన్నాయని ఊరు ఊరు ఇంటింటికి వచ్చి బియ్యం ఇస్తారని గవర్నమెంట్ అధికారులు చెప్పినప్పటికీ మా గ్రామాలకు బియ్యం ఇచ్చే వ్యాను రావడంలేదని అన్నారు నోవలస కొత్తవలస గిరిజన మహిళలు మాట్లాడుతూ సుమారు మూడు కిలోమీటర్ల దూరం వచ్చి రావికోన దగ్గర మేము బియ్యం తీసుకుంటున్నామని ఈరోజు కూడా బియ్యానికి రావికోన దగ్గరికి వచ్చామని డీలరు వ్యాన్డ్రైవరు మిషన్ బాగోలేదని వెళ్లిపోయారని సుమారు రెండు గంటల నుంచి వ్యాన్ దగ్గరే మేము ఎదురు చూస్తున్నామని ఈరోజు మేము చేసుకునే పోడు పనులు కూలీ పనులు పోయాయని కనుక మా ఊరు వచ్చి బియ్యం ఇచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని గిరిజన మహిళలుకోరుతూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తాగునీటికి ఎమ్మెల్యే ని కలిసిన మహిళలు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : మండలంలో గల సంఘంవలస పంచాయతీ చొక్కాపువానివలస ఎస్సీ కాలనీ మహిళలు మా కాలనీకి ఒక్క చుక్కైనా తాగునీరు రావడంలేదని తాగునీరు లేక కాలనీ వాసులు చాలా ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యేకి విన్నవించుకున్నారు స్పందించిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సంఘం వలస పంచాయతీలో గల చొక్కాపువానివలస ఎస్సీ కాలనీకి తాగునీరు రావడంలేదని ఈ సమస్యని వెంటనే పరిష్కరించాలనిచెప్పారు అధికారి మాట్లాడుతూ పైపులైన్లువేసి కొళాయిట్యాప్లు బిగించామని నీరు వచ్చేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు ఆ మాటలువిన్న కాలనీమహిళలు సంతోషం వ్యక్తం చేశారు.

గుమ్మలక్ష్మిపురంలో అంగన్‌వాడీల వినూత్న నిరసన

విశాలాంధ్ర-పార్వతీపురం/గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో అంగన్వాడీలు వర్కర్స్ & హెల్పర్స్ వారి సమ్మెలో భాగంగా శు క్రవారం గడ్డి తింటూ వారి నిరసనను తెలియ జేశారు. ప్రభుత్వం వారి డిమాండ్స్ తీర్చాలని లేకపోతే ఈ సమ్మె ఇలా కొనసాగుతూ ఉంటుందని తెలిపారు. అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు మండంగి రమణ, అవినాష్ పాల్గొన్నారు.

బాధితులకు సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 16 లక్షల 80 వేల విలువగల చెక్కులను బాధితులకు అందించారు. బియ్యాల పేటకు చెందిన భవానికి ఎనిమిది లక్షలు, జొన్న వలసకు చెందిన రవితేజకు 4లక్షలు, కోరుకొండకు చెందిన అప్పారావుకు 1,20, 000లు, రంగ్రేజీవీధికి చెందిన నిరీక్షణకు 2 లక్షలు, గాజులరేగకు చెందిన శ్రీరాముల నాయుడుకు లక్ష అరవై వేలచొప్పున చెక్కులను అందజేశారు. ఇందులో భాగంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత మెరుగుపరిచి 25 లక్షలు అయ్యే వైద్యఖర్చులను ప్రభుత్వ మేభరించే విధంగా రూపకల్పన చేశారన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్య క్షులు మామిడి అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు నడిపేన శ్రీనివాసరావు, మండల నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-సీతానగరం: కొత్తగా మంజూరైన వైఎస్సార్ పించన్లను, డబ్బులు పెంచిన తరువాత మొదటిసారి పించన్లు పంపిణీని ఎమ్మెల్యే అలజింగి జోగారావు చేతుల మీదుగా ప్రారంభం చేశారు.ఈసంధర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2019లో జగనన్న ఇచ్చిన మాట ప్రకారం పింఛను డబ్బులు పెంచినఘనత ఆయనకే దక్కుతుందన్నారు. గతఎన్నికల ముందు ఇచ్చిన ప్రతీహామీని సీఎం జగన్ మోహన్ రెడ్డి అమలు చేసారని తెలిపారు.రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీ విజయానికి అంతా కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. మండలంలో 16వేలకుటుంబాలు ఉండగా 12వేల మందికి పింఛన్లు ఇచ్చిన ఘనత కూడా వైఎస్సార్సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రతీ కుటుంబానికి భరోసా ఇస్తున్న ఘనత వైఎస్సార్సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బలగ రవనమ్మ శ్రీరాములు నాయుడు, జెడ్పిటిసి బాబ్జి, మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, ఎంపిడిఓ ప్రసాద్,ఎంపీటీసీలు గౌరీకిరణ్, కుసుమ కుమారి సూర్యనారాయణ, వైసీపీ నాయకులు పోల ఈశ్వర నారాయణ, రామకృష్ణ, నాగరత్నం, అన్నంనాయుడు,దాసు,కురమాన శ్రీని వాసరావు, సురేష్, ఆర్వీ పార్థసారథి, శనపతి తిరుపతిరావు, బొంగు తిరుపతిరావు, అన్నంనాయుడు,ఏగోటి గోపాల్,కృష్ణ,సింహాచలం, లక్ష్మణరావు, ముకుంద, సూర్యనారాయణ, తిరుపతిరావు, నరహరి, గౌరు నాయుడు, అప్పారావు,రాధాకృష్ణ, సాంబన్నదొర, మండల త్రినాథ, నారాయణరావు, శ్రీను, శ్రీకాంత్ ,వెంకటరమణ తదితరులతో పాటు 35గ్రామ పంచాయతీల పింఛన్‌దారులు, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్, డిజిటల్ సిబ్బంది, కన్వీ నర్లు, నాయకులు, వాలంటీర్లు పెద్దఎత్తున పాల్గొన్నారు. సమావేశానికి ఎదురుగా తహశీల్దార్ కార్యాలయం ఎదుట గత 25రోజుల నుండి అంగన్వా డీకేంద్రాల సిబ్బంది సమ్మె చేస్తున్న కారణంగా ఎటువంటి సంఘటనలు జరగకుండా ఎస్ఐ ఎం. రాజేష్ తనసిబ్బందితో బందోబస్తును నిర్వహించారు.

అర్హత ఉంటే చాలు...అందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-పార్వతీపురం: అర్హత ఉంటే చాలని..ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాల లబ్ది చేకూరాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుంచి అర్హులైవుండి వివిధ కారణాల వలన సంక్షేమ పథకాల వర్తించని లభిదారులకు నవరత్నాలు ద్వైవార్షిక నగదు జమ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. బటన్ నొక్కి అర్హులైన లబ్దిదారుల ఖాతాలను నేరుగా నగదును జమ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో జనం చెంతకే సంక్షేమం.. అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఇప్పటికే నాలుగున్నరేళ్లలో డీబీటీ రూపంలో లబ్దిదారుల ఖాతాలకు నేరుగా జమ చేశామన్నారు. ఇలా ప్రతి ఏడాది రెండు పర్యాయాలు.. జనవరి నుంచి జూన్ వరకూ అందించిన సంక్షేమ పథకాలకు సంబంధించి ఏ కారణం చేతనైనా లబ్ది చేకూరని వారికి జూన్, జూలైలో.. జూలై నుంచి డిసెంబర్ వరకు అందించిన సంక్షేమ పథకాల్లో లబ్ది జరగని వారికి డిసెంబర్, జనవరిలో అందింస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని జీవన ప్రమాణాలను పెంపొందించుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని అర్హులై ఉండి కొన్ని సాంకేతిక కారణాల వలన సంక్షేమ పథకాలు అందని 777 మంది లబ్దిదారులకు కోటి 16లక్షల16వేల 682 రూపాయల నగదు లబ్ది చేకూరింది.ఇందులో జగనన్న అమ్మ వడి పథకం క్రింద 390 మంది లబ్దిదారులకు రూ.55లక్షలా 96వేల 682వందలు, జగనన్న చేదోడు క్రింద 304 మందికి రూ.30లక్షలా 40వేలు, వై ఎస్ ఆర్ కళ్యాణ మస్తు క్రింద 41 మందికి 23 లక్షలా 75వేలు, వైఎస్ అర్ వాహన మిత్ర క్రింద 22 మందికి 3లక్షల 5వేలు, వై ఎస్ ఆర్ ఈ బి సి నేస్తం క్రింద 19 మందికి 2లక్షల 85 వేలు వై ఎస్ ఆర్ కాపు నేస్తం క్రింద ఒకరికి 10 వేల రూపాయల నగదు లబ్ది పొందారని తెలిపారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీస్వరి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రామ చంద్ర రావు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యాల చేదనకు అభిలాష కార్యక్రమం

జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్



విశాలాంధ్ర-పార్వతీపురం: విద్యార్థులు, నిరుద్యోగుల తమ ఉన్నత లక్ష్యాలను సాధించుటకు అభిలాషకార్యక్రమాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయంలో జిల్లా కలెక్టరు పత్రికా విలేఖరుల సమావేశం నిర్వహించి అభిలాష కార్యక్రమం గూర్చి వివరించారు. ఈకార్యక్రమంలో జిల్లాకలెక్టరు మాట్లాడుతూ జిల్లా 53 శాతం అక్షరాస్యతతో బాగా వెనుకబడిఉన్నదని అక్షరాస్యత పెంచుటకు కృషిచేయాలన్నారు. నీతి అయోగ్ నుండి పత్యేక గ్రాంటుగా మంజూరైన 5కోట్ల రూపాయలలో రెండుకోట్ల ముప్పది లక్షల రూపాయలతో అభిలాష కార్యక్రమం ద్వారా 200 సచివాలయాలలో విద్యార్థులకు అవసరమైన కాంపిటేటివ్, జనరల్ నాలెడ్జ్, సబ్జెట్ పుస్తకాలతో లైబ్రరీలు ఐటిడిఎ ద్వారా ప్రారంభించనున్నట్లు తెలిపారు. జె.ఇ.ఇ, నీట్, ఇంజనీరింగు ప్రవేశ పరీక్షలకు హాజరుకానునన్న విద్యార్థులకు,యుపిఎస్సి, ఎపిపిఎస్సి.రక్షణ దళాలలు, ఎస్ఎస్సి పోటీ పరీక్షలకు హజరయ్యే ఉద్యోగార్థులకు అవసరమైన పుస్తకాలు ఈ లైబ్రరీలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రతి లైబ్రరీలో 66 పుస్తకాలు సెట్లు రెండు ఉంటాయని విద్యార్థులు వారి పేరు, ఫోన్ నెంబరు, ఆధార్ నెంబరు తెలియజేసి అభిలాష కార్యక్రమంని ఉపయోగించుకోవచ్చునని తెలియజేసారు. ప్రస్తుతం 97 సచివాలయాలలో లిఅభిలాష కార్యక్రమంలి ప్రారంబించడం జరుగుతుందని దాని కొరకు 90 లక్షల రూపాయలతో 12804 పుస్తకాలు కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ లైబ్రరీ వెల్ఫేర్ అసిస్టెంటును బాధ్యులుగా నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో గల విద్యార్థులందరూ అభిలాష కార్యక్రమంను వినియోగించుకొనుటకు ఆశక్తి కనబరుస్తూ వాలంటీరు ద్వారా గ్రామ సచివాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని, తద్వారా విద్యార్థులు అధికంగా గల చోట్ల అవసరమైన అదనపు సౌకర్యాలు ఏర్పాటుకు చర్యలు తేసుకోవడం జరుగుతుందని తెలిపారు. పుస్తకాలు పంపిణీకి ప్రత్యేక వెబ్ సైట్ ద్వారా నియంత్రించడం జరుగుతుందని తెలిపారు. త్వరలోనే ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో ఐటిడిఏ ప్రోజెక్టు అధికారి సి. విష్ణుచరణ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్వాడీ సిబ్బంది సమ్మె

విశాలాంధ్ర- సీతా నగరం: సమస్యల పరిష్కారం కోరుతూ గత 24 రోజులుగా అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు చేస్తున్న సమ్మె గురువారం కూడా నిర్వహించారు అంగన్వాడీ కేంద్రాల సిబ్బంది కోర్కెలు తీర్చాలని వారంతా పెద్ద ఎత్తున నినాదాలుచేస్తూ మోకాళ్ళపై నిలబడి అరకొర వేతనాలతో ఎలా బతకాలని ప్రశ్నిస్తున్నారు. ఈ కార్య క్రమంలో సిఐటియు నాయకులు గవర వెంకటరమణ, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు గంట జ్యోతి, వెన్నెల రామలక్ష్మి, మండల నాయకులు మడక సత్యవతి, పి.యశోద వంగపండులక్ష్మి, కే, శైలజ మరిశర్ల సునీత, పి సత్యవతి, రెడ్డి రామలక్ష్మి, ఎం సునీత,పుణ్యవతి తదితర అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీలో మంత్రి పీడిక రాజన్నదొర



విశాలాంధ్ర-మక్కువ: జనవరి5 మన్యం జిల్లా మక్కువ మండలంలో వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్ర మంలో పాల్గొన్న గిరిజనశాఖ మంత్రి పీడిక రాజన్నదొర జెడ్పీటీసీ సభ్యులు మావుడి శ్రీనివాసునాయుడు మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మావుడి రంగునాయుడు ,ఏఎంసీ చైర్మన్ దండి శ్రీను, వైఎస్ఆర్ పెన్షన్ కానుక పెంపు కార్యక్రమంలో పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు వైఎస్ఆర్ ఫంక్షన్ కానుక కింద 3000 రూపాయల పెన్షన్ను అందజేశారు. ప్రతి ఇంటిలో పెద్దకొడుకుగా సీఎం జగన్ అవ్వ తాతలో మొదలుకొని అక్కచెల్లెళ్ళు బడికి పోయే చిన్నారులకు అందరికీ వివిధ పథకాల ద్వారా మంచి చేస్తున్నారని ప్రస్తావిస్తూ.. 2019 ఎన్నికల హామీలో భాగంగా నేడు అవ్వ తాతలకు పెన్షన్ 3000 పెంచి మాట నిలబెట్టుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మర్రి పారమ్మ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు,నాయకులు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మూడు ప్రయివేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి పాత్రుడు

ఎంఈఓ 2కు వినతిపత్రం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: పట్టణంలోని సర్వేపల్లి విద్యానికేతన్, రామన్ విద్యా మందిర్, శ్రీ శాంతినికేతన్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి పాత్రుడు ఆరోపించారు. ఆయన శుక్రవారం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాలలు నిర్వహించకూడదనే నిబంధన అమల్లో ఉన్నప్పటికీ ఆ రెండు పాఠశాలల నిర్వహణ బాధ్యత మొత్తం ప్రభుత్వ ఉపాధ్యాయుల చేతుల్లోనే నడుస్తుందని, ఇదే విషయమై గతంలో డీఈవో, ఎంఈఓలకు ఫిర్యాదు చేసినప్పటికీ ఆ పాఠశాలలపై చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందని పాత్రుడు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ పాఠశాలలపై చర్యలు తీసుకోకపోతే విద్యాశాఖ మంత్రిని కలిసి సమస్యలను తెలియజేస్తామని హెచ్చరించారు. అలాగే శ్రీ శాంతినికేతన్ పాఠశాలలో 8, 9, 10 తరగతులు నిర్వహణకు ప్రైవేట్ అనుమతులు లేకుండా ఎలా అనుమతులు మంజూరు చేశారని ప్రశ్నించారు. ఇదే పాఠశాలపై ప్రారంభ దశలోనే ఉద్యమం చేశామని, నృత్యాల వాటిక ఎదురుగా పాఠశాల నిర్వహించకూడదని ధర్నాలు చేశామని స్పష్టం చేశారు. అవేవీ పట్టించుకోకుండా మళ్లీ అనుమతులు ఎలా మంజూరు చేశారని ప్రశ్నించారు. పై మూడు పాఠశాలలపై ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని విద్యాశాఖ అధికారులను హెచ్చరిస్తూ వినతిపత్రం సమర్పించినట్లు రాష్ట్ర కార్యదర్శి పాత్రుడు వివరించారు.

విద్యార్థుల మృతిపట్ల ఎస్టీ కమిషన్ చైర్మన్ విచారణకు ఆదేశం

విశాలాంధ్ర-విజయనగరం : పాడేరు వసతి గృహాల్లో మృతి చెందిన ముగ్గురు విద్యార్థుల ఘటనపై ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డి.వి.జి. శంకర రావు గారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యార్థుల రాధిక, మోహిని మరియు చంటిబాబు మృతి చెందటం బాధాకరం అన్నారు. ఘటన గురించి తెలియగానే చైర్మన్ అధికారులను ఆరా తీశారు కేజీహెచ్ హాస్పిటల్ లోని డాక్టర్స్ తో మాట్లాడి రిపోర్ట్స్ ను పరిశీలించారు. మెరుగైన వైద్య సేవలు ఉండేవిధంగా ఇలాంటి సంఘటనలు జరగటం విచారకరమని పేర్కొన్నారు. ఈ సంఘటన పై వెంటనే విచారణ జరిపి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, పై స్థాయి అధికారులు అప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.

గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలు : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర-తెర్లాం/బాడంగి: బాడంగి మండలంలోని ముగడ గ్రామ సచివాలయ పరిధిలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్ -2 క్యాంప్ ను బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు సందర్శించి, వైద్యులతో మాట్లాడి.. అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా సీఎం వైయస్ జగన్ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.విద్యా,వైద్య రంగాలకు సముచితంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనబరచడమే కాకుండా ఏటా వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారని,పేదరిక జనాభా,వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామంలో వైయస్సార్ హెల్త్ సెంటర్లను నిర్మించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలన్నదే లక్ష్యమన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి తన సుదీర్ఘ పాదయాత్రలో వైద్య అందక పేదలు చనిపోతున్న పలు సంఘటన చూసి తన తండ్రి ప్రారంభించిన ఆరోగ్యశ్రీ పథకాన్ని మరింత విస్తరించారన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష మొదటి విడత విజయవంతం కావడం.ప్రజల నుంచి మంచి స్పందన లభించడంతో రెండో విడతను ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ బోగి గౌరి,జడ్పీటీసీ పెద్దింటి రామారావు, వైస్ ఎంపీపీ బొమ్మినాయని రమేశ్, మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మినాయని వెంకట నాయుడు,ఎంపీపీ ప్రతినిధి తెంటు మధు, మండల జెసిఎస్ కన్వీనర్ మరిపి శంకర్రావు, వైసీపీ నాయకులు యమల శివప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

దేశానికే ఆదర్శంగా సంక్షేమం : ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : పేదల కోసం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. వైయస్సార్ పెన్షన్ కానుకలో భాగంగా లబ్ధిదారులకు మంజూరైన 156 కొత్త పింఛన్లను ఎస్.కోట మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు చేతుల మీదుగా శుక్రవారం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా వృద్ధులు, అవ్వా తాతలు, వితంతువులు, దివ్యాంగులకు సామాజిక పింఛన్ రూ.3వేలు ఇవ్వడం లేదని, కేవలం మన రాష్ట్రంలోనే రూ.3వేలు అందిస్తున్నారని, ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పొందుపరిచిన ఈ హామీ నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. జగనన్నను ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో వారి సానుభూతి పరులకే పింఛన్లు, పథకాలు అందించేవారని గుర్తు చేశారు. జన్మభూమి కమిటీలకు లంచాలు ఇచ్చేవారికే పథకాలు మంజూరు చేసేవారని విమర్శించారు. ఈ ప్రభుత్వంలో పార్టీలు, రాజకీయాలకతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు మంజూరు జరుగుతోందని, సిఫార్సులతో పని లేదని స్పష్టం చేశారు. ఒకవేళ అర్హులైన వారు ఏ కారణం చేతనో పథకం అందకపోతే అటువంటి వారికి కూడా మళ్లీ అందజేస్తున్న ఘనత మన రాష్ట్రంలోనే చూస్తున్నామని ఎమ్మెల్యే కడుబండి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషుబాబు, రాష్ట్ర షోక్ డైరెక్టర్ వాకాడ రాంబాబు, వైయస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్, నాయకులు కూనిరెడ్డి వెంకటరావు, జగత వెంకటేశ్వరరావు, రంది అనంత్, కేతా వీరన్న, జుత్తాడ సూర్యారావు, ఎం.దుర్గాప్రసాద్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, కొత్త పెన్షన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

బొద్దాంలో 20 మద్యం సీసాలు పట్టివేత

వ్యక్తి అరెస్ట్,కేసు నమోదు - వల్లంపూడి ఎస్సై కోనేటి రాజేష్

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని బొద్దాం గ్రామంలో దాడి చేసి 20మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని వ్యక్తిని అరెస్టు చేసినట్లు వల్లంపూడి ఎస్సై కోనేటి రాజేష్ తెలిపారు. లక్కవరపుకోట మండలం కల్లెంపూడి గ్రామానికి చెందిన గోతేడ రామకృష్ణ 20మద్యం సీసాలతో బొద్దాం గ్రామంలో పట్టుబడగా అరెస్ట్ చేసి కేసు నమోదు చేశామని ఎస్సై రాజేష్ తెలిపారు. ఈ దాడిలో ఏఎస్సై రమణ, కానిస్టేబుళ్లు సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీలో ఆధునిక వ్యవసాయ పద్ధతి పై మరింత అవగాహన పెరగాలి

విశాలాంధ్ర-కురుపాం: ఏజెన్సీ ప్రాంతంలో ఆధునిక వ్యవసాయ పంటలు పెరిగి ,అగ్రి టూరిజం అభివృద్ధి చెందాలని అగ్రికల్చర్ రిసెర్చ్ అసోసియేట్ డాక్టర్ అన్నారు. శుక్రవారం కురుపాం పంచాయితీ శివన్నపేటలో నైరా విద్యార్థులు ఏర్పాటు చేసిన ఆధునిక వ్యవసాయ అవగాహన సదస్సు లో పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యార్థులను రాడిప్ పై నైరా ప్రొఫెసర్ డా పోలినాయుడు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్ లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ఆధునిక వాణిజ్య పంటలు పై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కృషివిజ్ఞాన కేంద్ర రస్తాకుంటుబాయి శాస్త్రవేత్తలు అందించే సలహాలు సూచనలు ,గిరిజన రైతులు పాటించి తక్కువ ఖర్చు తో అధిక దిగుబడులు పొందాలని కోరారు.కృషివిజ్ఞాన కేంద్ర లో వివిధ రకాల పూల మొక్కలు అందుబాటులో ఉన్నాయని ఆశక్తి గల రైతులు కెవికె నుంచి పొందాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఏడిఏ నిర్మలజ్యోతి ,శాస్త్రవేత్తలు డా.జ్యోతి బసు, గిరిజ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల మనోవికాసమే లక్ష్యం విద్యార్థులు ఆదర్శ గ్రామ సందర్శన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణంలోని ఫోర్ట్ సిటీ స్కూల్ విద్యార్థులు శుక్రవారం మండలంలోని ద్వారపూడి గ్రామాన్ని సందర్శించారు. ఆ పాఠశాల ఉపాధ్యాయులు జగదాంబ ఆధ్వర్యంలో విద్యార్థుల మనోవికాసం కోసం ఆ గ్రామాన్ని సందర్శించి గ్రామంలో సాధించిన అభివృద్ధిని తెలుసుకున్నారు. గ్రామ వైస్ ప్రెసిడెంట్ రెడ్డి శ్రీను నుంచి పలు అంశాలు తెలుసుకున్నారు. మాజీ మంత్రి అశోక్ గజపతి రాజు దత్తత గ్రామంగా తీసుకొని డిజిటల్ లావాదేవీలు ఎలా జరుపుతున్నారో తెలుసుకున్నారు. చైర్మన్ కె ఎ పి రాజు, పాఠశాల ప్రిన్సిపాల్ రోయినా ఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ మాట్లాడుతూ విద్యార్థులకు దూయింగ్ బై లెర్నింగ్ అనే విధానంతో పాఠాలు నేర్పుతున్నారని అభినందించారు.

జిందాల్ భూనిర్వాసితుల సమస్యలు తీర్చడానికి కృషి

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : జిందాల్ భూనిర్వాసితుల సమస్యలు తీర్చడానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు హామీ ఇచ్చారు. ఎస్.కోట మండలం, మూలబొద్దవర గ్రామంలో గల సాయిగణేష్ ఫంక్షన్ హాలులో శుక్రవారం జరిగిన మూలబొద్దవర, కిల్తంపాలెం, పెదఖండేపల్లి, ముషిడిపల్లి గ్రామ పంచాయితీల పరిధిలోని జిందాల్ భూనిర్వాసిత రైతుల సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు హాజరయ్యారు. ముందుగా భూనిర్వాసితుల సంఘం తరపున నాయకులు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో జిందాల్ అల్యూమినియం కంపెనీ నిర్మాణానికి రైతులు 2008 సంవత్సరంలో స్వర్గీయ డా.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో భూములు అప్పగించామని, జిందాల్ రిఫైనరీ కంపెనీ నిర్మాణం జరిగితే ఈ ప్రాంతం అభివృద్ధి చెంది, స్థానిక యువతకు ఉద్యోగాలు వస్తాయనే ఉద్దేశ్యంతో, సుమారు 1160 ఎకరాలు జిరాయితీ, డి.పట్టా భూములు ఇచ్చామని వెల్లడించారు. నేటికి 15 సంవత్సరములు పూర్తి కావచ్చినను కంపెనీ నిర్మాణం జరగలేదని, బాక్సైట్ రాని కారణముగా కంపెనీ నిర్మాణం ఆగిపోయినదని యాజమాన్యం తెలియజేసిందన్నారు. కంపెనీ వారు ప్రకటించిన విధముగా 2023 సంవత్సరం నవంబరు నెల వరకు భూములు కోల్పోయిన రైతులకు ప్రతినెల జీవనభృతి ఇచ్చారని తెలిపారు. ఈ మధ్య కాలంలో, ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి జిందాల్ రిఫైనరీ కంపెనీ నిర్మించాల్సిన ప్రదేశంలో ఎంఎస్ఎంఈ పార్కు నిర్మాణం చేపట్టుటకు చర్యలు తీసుకుంటున్నామని ప్రకటించి, పూర్వం కంపెనీ వారు మా నిర్వాసిత రైతులకు ఇచ్చినటువంటి పేడ ద్వారా మమ్ములను కంపెనీలో భాగస్వాములుగా చేసినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదములు తెలియజేసుకుంటున్నామని తెలిపారు. నదరు భూములలో ఎంఎస్ఎంఈ పార్కు నిర్మాణం చేపట్టుటకు ముందుగా ఈ ప్రాంత నిర్వాసిత రైతులతో సమావేశం ఏర్పాటు చేసి, పార్కు నిర్మాణ విధివిధానాలను రైతులకు వివరించాలని , నిర్వాసిత రైతు కుటుంబాలకు, స్థానిక యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించి మమ్ములను ఆదుకునేటట్టు చూడాల్సిందిగా ఎమ్మెల్సీ రఘురాజుకు విన్నవించారు. అనంతరం ఎమ్మెల్సీ రఘురాజు మాట్లాడుతూ జిందాల్ రిఫైనరీ కంపెనీ నిర్మాణం జరిగితే ఈ ప్రాంతం అభివృద్ధి చెంది, స్థానిక యువతకు ఉద్యోగాలు వస్తాయని, ఉద్దేశ్యంతో భూములు ఇచ్చిన రైతులకు హృదయపూర్వక నమస్కారములు తెలియజేశారు. అప్పటి భారీ పరిశ్రమల శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ కృషితో భూనిర్వాసితులకు మెరుగైన ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ప్రకటించారని, ఒకానొక సమయంలో కంపెనీవారు నిర్వాసితులకు జీవనభృతి ఇవ్వలేని సమయంలో రైతుల తరపున జరిగిన పోరాటంలో తాను కూడా పాల్గొని జీవనభృతి అందేలా చేసిన సందర్భమును గుర్తుచేశారు. 60 సంవత్సరములు దాటిన వారితో సహా భూనిర్వాసిత రైతులు చాలామంది ఇబ్బందులు పడుతున్నారని, సేకరించిన భూమిలో ఏదో ఒక కంపెనీ ప్రారంభించేంత వరకు జిందాల్ యాజమాన్యం నిర్వాసితులకు జీవనభృతి ఇవ్వాల్సిందేనని, లేనిపక్షంలో అందోళన ప్రారంభిస్తామని యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చి అప్పటికి నిలిచిపోయిన 18 నెలల జీవనభృతి రైతులకు అందేలా విజయం సాధించామని తెలియజేసారు. జిందాల్ పోరాట సమయంలో తాను రైతులపక్షాన నిలబడి ఎదుర్కొన్న ఇబ్బందులు గుర్తుచేసారు. సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యంతో తాను ఎమ్మెల్సీ అయిన తరువాత జిందాల్ భూనిర్వాసిత రైతుల పక్షాన శాసనమండలి సమావేశాల్లో మాట్లాడి, ఎస్.కోట ప్రాంతంలో జిందాల్ అల్యూమినియం కంపెనీ నిర్మాణమునకు సుమారు 1160 ఎకరాలు జిరాయితీ & డి.పట్టా భూములు సేకరించడం జరిగిందని, 15 సంవత్సరములు పూర్తికావచ్చినను ఏటువంటి కంపెనీ ప్రారంభించని కారణంగా నిర్వాసిత రైతులు న్యాయం కోసం, వారి పిల్లలు జీవనోపాధి కోసం ఎదురుచూస్తున్నారని, భూమి ఇచ్చిన రైతులు రిటైర్మెంట్ అయిపోయే పరిస్థితులు వచ్చాయని, సమస్య పరిష్కారం దిశగా ఆలోచన చేయాలని ప్రభుత్వమునకు విన్నవించడం జరిగిందని తెలియజేసారు. దీని ఫలితముగా పారిశ్రామిక వేత్తలతో చర్చలు జరిపిన ప్రభుత్వం, సేకరించిన భూమిలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసిందని తెలియజేసారు. తదుపరి జరిగిన శాసనమండలి సమావేశాల్లో నిర్వాసిత రైతులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ క్రింద ప్రకటించిన పేడ్లు, నగదు మొత్తం ఇవ్వలేదని, కొంతమంది సాగు రైతులకు ఉద్యోగం కల్పించలేదని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి

సూథింగ్ బాల్ పోటీలో పెరుమాలి విద్యార్థులు జాతీయస్థాయి కి ఎంపిక

విశాలాంధ్ర-తెర్లాం: ఒంగోలు లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో తెర్లాం మండలం పెరుమాలి ఏ పి మోడల్ స్కూల్ కు చెందిన ఇంటర్ సెకండ్ ఇయర్ బై పి సి విద్యార్థులు కిల్లాడ ప్రశాంత్ కుమార్ మరియు గునపల్లి మోహన్ సూథింగ్ బాల్ పోటీలో విజేత గా నిలిచి జాతీయస్థాయి కి ఎంపిక అయ్యారు...వీరిని పెరుమాలి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి, ఎమ్ ఈ ఓ 1 జె. తిరుపతిరావు , ఎమ్ ఈ ఓ 2 పాపారావు,పి డి మేడం, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

నారా భువనేశ్వరిని కలిసిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ

విశాలాంధ్ర- శృంగవరపుకోట: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరిని ఉత్తరాంధ్ర జిల్లాల నిజం గెలవాలి పర్యటనలో భాగంగా మర్యాదపూర్వకంగా శృంగవరపు కోట నియోజకవర్గం తెలుగుదేశం యువనేత, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పటిష్టత, టీడీపీ శ్రేణుల పనితీరుపై భువనేశ్వరి ఆరా తీసినట్లు సమాచారం.

టీడీపీ, జనసేన కలిసి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం శుక్రవారం విజయ నగరం అసెంబ్లీ నియోజకవర్గం జనసేన, తెలుగుదేశం పార్టీలు కలిసి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ విజయనగరం అసెంబ్లీ ఇంచార్జ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలవలస యశస్వి , తెలుగుదేశం పార్టీ విజయనగరం అసెంబ్లీ ఇంచార్జ్ అదితి గజపతిరాజు ఉమ్మడిగా ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉమ్మడి తెలుగుదేశం జనసేన ప్రభుత్వం అధికారం లోకి రాగానే ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కారం అవుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జనసేన టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐఎన్‌టిఎస్ఒ లో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థుల ప్రభంజనం



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : డిసెంబర్ నెలలో జరిగిన ఐ.ఎన్.టి.ఎస్.ఓ ఒలింపియాడ్ పరీక్షల్లో పట్టణంలో కామాక్షి నగర్ వద్ద ఉన్న శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఎన్ టి ఎస్ ఓ లో 101 ,ఎ టి ఎస్ ఓ లో 57, ఎస్ టి ఎస్ ఓ లో 47, జి టి ఎస్ ఓ లో 21 , ఏ టి ఎస్ ఓ లో 24 మొత్తం 250 మంది విద్యార్థులు సెకండ్ లెవెల్ కు అర్హత సాధించారు. వారందరినీ ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి శ్రీనివాస రావు అభినందించారు. పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు ఎం జ్యోతి పిల్లలలో ఉన్న సృజనాత్మకతను అభినందించారు. పాఠశాల డీన్ జామి చిన్న, క్రినాథ నాయుడు ప్రైమరీ ఇన్చార్జ్ ఎస్.దేవి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పేదల పక్షాన సీఎం వైయస్ జగన్

డిసిసిబి చైర్మన్ వివి చిన రామునాయుడు

విశాలాంధ్ర-వేపాడ : రాష్ట్రంలో పేదలకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని పేద ప్రజల పక్షాన నిలుస్తున్నది ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ వేచలపు వెంకట చినరామునాయుడు అన్నారు. మండలంలోని సింగరాయి గ్రామంలో రామ కోవెల వద్ద సర్పంచ్ నిరుజోగి వెంకటరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తూ వారిని ఆదుకునేందుకు పింఛన్లు పెంచుకుంటూ అవ్వ తాతల దీవెనలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పొందుతున్నారన్నారు.నాడు ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వైయస్సార్ పింఛన్లు కానుక ప్రతి ఏటా పింఛన్ల సొమ్ము పెంచడంతో రూ.3వేల వరకు పెన్షన్ పెంచి ఇతర దేశాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హులైన ప్రతి ఒకరికి వాలంటీర్ ద్వారా ఇంటి ఇంటికి అందజేస్తున్నారన్నారు. అలాగే సంక్రాంతి పండగకు ముందు నూతన పింఛన్లు మంజూరు చేయడంతో రాష్ట్రంలో పింఛన్లు పండగ జరుగుతుందని. జగనన్న ప్రభుత్వంలో రాజకీయ వివక్షతకు తావు లేకుండా అన్ని పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తున్నారని, 2024 ఎన్నికలలో జగన్ మోహన్ రెడ్డిని గెలిపించి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు మండల పార్టీ అధ్యక్షులు ముమ్ములూరి జగన్నాధం, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నిరుజోగి వెంకట్రావు జెసిఎస్ కన్వీనర్ బోజంకి శ్రీను మండల యువజన విభాగం అధ్యక్షులు ఉగ్గిన శ్రీనివాసరావు, చినగుడిపాల సర్పంచ్ బోజంకి రామునాయుడు, అరిగిపాలెం ఎమ్పీటీసి టి.వి.రమణ, పలువురు పింఛన్ దారులు పంచాయతీ కార్యదర్శి కన్నం నాయుడు సచివాలయం సిబ్బంది గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజారోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: రాష్ట్రంలో విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యతిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజారోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. శుక్రవారం నగరంలోని కేవల్ పురం, ఎల్విన్ నగర్ ప్రాంతాల్లో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించారు. కేవల్ పురంలో కోటి రెండు లక్షల రూపాయలతోనూ, ఎల్విన్ నగర్ లో కోటి మూడు లక్షల 75 వేల రూపాయలతోనూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోలగట్ల మీడియాతో మాట్లాడుతూ నగరంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా నగరంలో ఏడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నూతనంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. గతంలో ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి నేతృత్వంలో నాలుగు చోట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు అయ్యాయన్నారు. ప్రస్తుతం మరో ఏడు అందుబాటులోకి రానున్నాయని అన్నారు. ఈ మధ్య కొత్తపేట, వి.టి. అగ్రహారం ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ప్రారంభించామన్నారు. ప్రస్తుతం కెల్ పురం, ఎల్విన్‌నగర్ ప్రాంతాలలో ప్రారంభించిన వైద్యశాలలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. పాఠశాలల స్థితిగతులను నాడు నేడు కార్యక్రమం ద్వారా మార్పు తీసుకొచ్చిన విధంగానే ఆసుపత్రులకు కూడా ఆధునీకరణ చర్యలు చేపట్టామన్నారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు కావడంతో పాటు తరగతులకు కూడా ప్రారంభమైన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకునేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను నిర్వహించామని, అవి విజయవంతం కావడంతో మరో విడత ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, కమిషనర్ ఆర్ శ్రీరాములునాయుడు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి భాస్కరరావు, నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి డా.కొండపల్లి సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంపత్ వినాయక ఆలయ ప్రతిష్ట

విశాలాంధ్ర-జామి: మండలంలోని కుమరాం గ్రామంలో నూతనం గా నిర్మించిన సంపత్ వినాయక ఆలయాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఆలయంలో సంపత్ వినాయక విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట చేశారు. వేద పండితుల మంత్రోచ్ఛరణ నడుమ ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుమరాం గ్రామస్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. స్థానిక వైసీపీ నాయకులు నుంకర రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రామభద్రపురం : ద్విచక్ర వాహనం ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందారని స్థానిక పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం మండల కేంద్రం పూడి వీధికి చెందిన పూడి సన్యాసి నాయుడు(60) పూడి వాని కల్లాలు వద్ద జాతీయ రహదారి పక్కన వున్న ఆయిల్ తయారు చేసే ఫ్యాక్టరీలో వాచ్మెన్ గా పనిచేస్తున్నాడు. సాయంత్రం 6:30 గంట ల ప్రాంతంలో ఇంటికి తిరిగి వస్తుండగా తారాపురం నుంచి రామభద్రపురం ద్విచక్ర వాహనంపై వస్తున్న వ్యక్తి సన్యాసినాయుడు ను వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో సన్యాసినాయుడు ప్రమాదస్థలంలోనే మృతి చెందారు. శవ పంచనామా కొరకు మృతదేహాన్ని బాడంగి ప్రభుత్వాసుపత్రికి తరలించారు కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

కేంద్ర మంత్రి పర్షోత్తమ్ రూపాలా నేడు జిల్లాలో పర్యటన

కేంద్ర పథకాల అమలుపై ఆరా తీయనున్న కేంద్ర మంత్రి

విశాలాంధ్ర-విజయనగరం: కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడిపరిశ్రమ అభివృద్ధి శాఖల మంత్రి పర్షోత్తమ్ రూపాలా శనివారం జిల్లాలో పర్యటించనున్నట్లు కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. కేంద్ర మంత్రి జిల్లాలోని పూసపాటిరేగ మండలం చింతపల్లి గ్రామానికి శనివారం మధ్యాహ్నం 3.00 గంటలకు చేరుకొని సాగర పరిశ్రమలో భాగంగా అక్కడి మత్స్యకారులతో మాట్లాడి కేంద్ర ప్రభుత్వం మత్స్యకారుల ఉద్దేశించి అమలు చేస్తున్న పి.ఎం.మత్స్యసంపద యోజన తదితర పలు పథకాల అమలు తీరును తెలుసుకుంటారని వెల్లడించారు. ఈ సందర్భంగా పలువురు మత్స్యకారులకు కిసాన్ క్రెడిట్ కార్డులను అందజేస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర మత్స్య, పాడిపరిశ్రమ శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని పట్టుకున్న పోలీసులు

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణం స్థానిక టిబిఆర్ సినిమా థియేటర్ వద్ద ఉన్న ప్రభుత్వ మద్యం షాపు నుండి అక్రమ మార్గం గుండా మోటారు వెహికల్ పై మద్యం తరలించపోవడాన్ని బొబ్బిలి పోలీసులు టిబిఆర్ సినిమా థియేటర్ వద్ద మాటు కాశి అక్రమంగా మద్యం టిబిఆర్ ప్రభుత్వ వైన్ షాప్ నుండి అక్రమంగా మద్యం తరలించుకపోతున్న వ్యక్తితో పాటు వెంబడించి పాత బొబ్బిలి మీదుగా, రైల్ సాగరం గట్టు మీద నుండి దేశ్ లక్ష్మి గుడి వద్ద టిబిఆర్ వైన్ షాప్ లో పనిచేస్తున్న సేల్స్ మెన్ అను అనే వ్యక్తి ఉండటంతో పోలీసులు గమనించి అతని వద్ద సెల్ఫోన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వెంటనే అక్రమంగా, మద్యం మోటార్ వెహికల్ పై తీసుకు వెళుతున్న రామారావును జగన్నాధపురం గ్రామానికి తర్వాత రైస్ మిల్లు వద్ద పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద సుమారు 85 బాటిల్స్ తో మద్యం ఉంది. వెంటనే పోలీసులు ఆ మోటారు వెహికల్ ని, ఆ రెండు బ్యాగుల మద్యాన్ని , స్వాధీనం చేసుకొని, మద్యంతరలిస్తున్న రామారావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అక్కడినుండి బొబ్బిలి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సంఘటనపై పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం, నాగేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టిడిపి గెలుపునకు అందరూ కృషి చేయాలి

పాలకొండ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ నిమ్మక జయక్రిష్ణ

కొడిస పంచాయితీలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర-సీతంపేట: మండలం కొడిస పంచాయితీ పరిధిలో గల గ్రామాలలో ఘనంగా బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం పాలకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాలకొండ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నిమ్మక జయక్రిష్ణ మాట్లాడుతూ వాడుకునే వదిలేయడం జగన్ రెడ్డి నైజం తన సొంత ప్రయోజనం కోసం ఎవరినైనా బలిపెట్టడం అతని లక్ష్యం చెప్పేదొకటి చేసేదొకటి విశ్వసనీయత లేని వ్యక్తి జగన్ రెడ్డి అని అతను 57 నెలల పాలనలో ప్రజలకు స్పష్టమైందని అన్నారు. ఓట్లేసి గెలిపించిన రాష్ట్ర ప్రజలకు నమ్మకద్రోహం చేశారు.భజన ఎత్తుకొని పెంచిన చిన్నాయను కిరాతంగా హత్య చేసిన నేరస్తులని కాపాడుతున్నారు అని కడప స్టీల్ ప్లాంట్ లేదు అన్నమయ్య డ్యాం బాధితులని నట్టేట ముంచారు.కృష్ణ, తుంగభద్ర జలాలపై హక్కుల్ని ధారాదత్తం చేసి రాయలసీమ ప్రాజెక్టులకు ద్రోహం చేశారు.తల్లికి చెల్లికి ద్రోహం చేశారు. నమ్మి ఓట్లు వేసినా దళితులు మైనార్టీలకు ద్రోహం చేసి సిటిజన్ బిల్లుకు పార్లమెంటులో ఓటు వేశారు. సిపిఎస్ రద్దు అంటూ ఉద్యోగులని మోసం చేశారు.మద్య నిషేధం చేసి ఓటు అడుగుతానని నమ్మబలికి నాసిరకం మద్యం పోసి మహిళల మాంగల్యాలు తెంచుతున్న దౌర్భాగ్యుడు జగన్మోహన్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు.అమరావతి రాజధాని మార్పుతోనని ఇక్కడ ఇల్లు కట్టుకున్నానని చెప్పి మోసం చేశాడని ఈ సందర్భంగా ఆయన ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో సవర తోట ముఖలింగం,సీనియర్ నాయకులు నిమ్మక నాగేశ్వరరావు,కొడిస పంచాయితీ సర్పంచ్ సవర గంగయ్య,క్లస్టర్ ఇంచార్జ్ నిమ్మక చంద్రశేఖర్,బీసీ సెల్ అధ్యక్షులు ఆర్ రంగారావు,సర్పంచ్ బిడ్డిక పాలకొండ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఆమరక పవన్,భవిష్యత్తు గ్యారెంటీ ప్రచారకర్త తోయక సంధ్యారాణి,యూనిట్ ఇంచార్జ్ బిడ్డిక ఉమాకాంత్,సవర కామేష్, సవర బందయ్య, మండంగి రాజారావు, కుండంగి రామారావు, నేరడి రవి, నిమ్మక వెంకటరావు, సవర నాగరాజు మరియు కొడిస పంచాయితీ ప్రజలు మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర-విజయనగరం : పాచిపెంట ఏపీ టీ డబ్ల్యూ ఆర్ మినీ గురుకులంలో కాంట్రాక్ట్ ,అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం విజయనగరం పట్టణంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకర రావు కి వినతి పత్రం అందజేశారు. మినీ గురుకులాలు ప్రారంభం నుంచి పనిచేస్తున్న తమకు జీతాలు పెరగలేదని తక్కువ జీతాలతో జీవనం కొనసాగించడం చాలా ఇబ్బందిగా ఉందని పేర్కొన్నారు. మినిమం టైం స్కేల్ విధానం ఉద్యోగులకు వర్తింపజేసేలా చూడాలని చైర్మన్ ను కోరారు.ఈ సందర్భంగా ఎస్టీ డివిజి శంకరరావు మాట్లాడుతూ మినీ గురుకులం కాంట్రాక్ట్ , ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లానని హామీ ఇచ్చారు.

కాపు, బలిజలు టీడీపీ, జనసేనకు మద్దతివ్వాలి

సౌత్ ఇండియా కాపు సంఘ జిల్లా అధ్యక్షుడు వబ్బిన సన్యాసినాయుడు

విశాలాంధ్ర, శృంగవరపుకోట : రాష్ట్రంలో కాపు, బలిజలు పూర్తిగా టీడీపీ, జనసేన పార్టీలకు మద్దతివ్వాలని సౌత్ ఇండియా జిల్లా కాపు సంఘం అధ్యక్షుడు వబ్బిన సన్యాసి నాయుడు పిలుపునిచ్చారు. ఎస్.కోటలో స్థానిక విలేకరులతో శుక్రవారం మాట్లాడుతూ కాపు కార్పొరేషన్ నిధులు పక్కదారి మళ్లించి.. కాపులకు ఇచ్చే సంక్షేమ పథకాలను కూడా కార్పొరేషన్ నిదులలో లెక్కలు చూపించి కాపులను మోసం చేసిన వ్యక్తి సీఎం జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లలో కాపులకు ఇచ్చిన కోటాను రద్దు చేసిన జగన్ని కాపు పెద్దలు ప్రశ్నించాలని కోరారు. వైఎస్సార్ ప్యాకేజీ ఫ్యామిలీని వచ్చేఎన్నికల్లో ఓడించి జనసేన టిడిపి కూటమికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి. ఏపిలో రాక్షస, దోపిడీ పాలన అంతం ..కాపుల పంతం కావాలని సూచించారు.

గ్రామ వాలంటీర్లు స్వచ్ఛందంగా సేవలందించాలి

ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు

విశాలాంధ్ర - వేపాడ : ప్రభుత్వ లక్ష్య సాధనలో భాగంగా గ్రామ వాలంటీర్లు స్వచ్ఛందంగా ప్రజలకు సేవలందించాలని ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నల్లబిల్లి, వీలుపర్తి గ్రామాలకు చెందిన గానుగుల ఈశ్వరరావు, వంతు గౌరు నాయుడులకు గ్రామ వాలంటీర్లుగా ఎంపిక చేసి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన గ్రామ వాలంటీర్ వ్యవస్థ వల్ల మంచి పేరు వచ్చిందనీ, ఆ పేరును నిలబెడుతూ విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతి విస్తరణ అధికారిని ఉమా, జేసీఎస్ కన్వీనర్ బోజంకి శ్రీను, వైసీపీ నాయకులు రావాడ వెంకటరావు, బుర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రైస్ మిల్లర్ల దోపిడీతో రైతులు విలవిల

విశాలాంధ్ర - రేగిడి : రేగిడి మండలంలోని రైస్ మిల్లర్లు రైతుల వద్ద 4నుంచి 10 కేజీల వరకు అదనంగా వసూలు చేయడం అన్యాయమని విజయనగరం జిల్లా రైతు సంఘం నాయకులు నారు జనార్ధన్ రావు విమర్శించారు. సంకిలిలో మాట్లాడుతూ.. ప్రభుత్వం 80 కేజీలకు కొనుగోలు చేయమని చెబితే 84 నుంచి 90 వరకు కేజీల అదనంగా తీసుకుని, అన్యాయం చేస్తున్నారని అన్నారు.

గిరిశిఖర గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర - పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మ లక్ష్మీపురం : గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో గిరిజన సంఘం కార్యాలయం వద్ద గిరిజన శిఖర గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని వాల్ పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండంగి రమణ, కోలక అవినాష్ మాట్లాడుతూ కురుపాం గుమ్మ లక్ష్మీపురం మండల గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని గిరిజన సంఘం కోరారు. ఎన్నో ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ గిరిజన ప్రజల తలరాతలు మారటం లేదు అధికారులకు గానీ పాలకులకు గాని గిరిపుత్రుల సమస్యలు పట్టటం లేదు. రహదారులు మంజూరు లో ఉందని అధికారులు చెబుతున్నారు కానీ పనులు ప్రారంభించడం లేదని తక్షణమే రహదారి పనులు ప్రారంభించి గిరిజనులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని గిరిజన సంఘం తరపున డిమాండ్ చేస్తున్నారు.

రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మలక్ష్మీపురం : శుక్రవరం గుమ్మలక్ష్మీపురంలో యూనిట్ నెంబర్ 13లో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమానికి సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని భూత్ ఇన్ చార్జీలకు శిక్షణ ఇస్తున్న కురుపాం నియోజకవర్గ ఇన్చార్జ్ తోయక జగదీశ్వరి. ఈ కార్యక్రమంలో భూత్ ఇన్చార్జీలు కామేశ్వర రావు, రామారావు, గుంజన్న, జయంతో, కొండలరావు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోలూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా రాష్ట్ర వైద్య రంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలు

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా రాష్ట్ర వైద్య రంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. ఎస్.కోట మేజర్ పంచాయితీ పరిధిలోని ఎస్.కోట-5 గ్రామ సచివాలయానికి (సీతంపేట గ్రామం) సంబంధించి శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత శిబిరాన్ని ఎమ్మెల్సీ రఘురాజు సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన గత నాలుగున్నరేళ్ళుగా ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని స్పష్టం చేశారు. శిబిరానికి వచ్చిన ప్రజలతో మాట్లాడి వైద్యం అందుతున్న విధానాన్ని ఆరా తీశారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు పేదలకు ఒక వరం అని, జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పేదల కోసం పరితపిస్తున్నారని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా రాష్ట్రంలో వైద్య రంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలు తెచ్చిన ఘనత మన ప్రభుత్వానిదే అన్నారు. ఇంటింటి సర్వేలో భాగంగా వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారిని గుర్తించి శిబిరాలకు పంపించడం జరిగిందని, శిబిరాల్లో నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించి తగిన మందులు ఇస్తారని చెప్పారు. వైద్య సహాయం పొందుతున్న వారికి ప్రత్యేక గుర్తింపు సంఖ్య (ఐడి)ను జారీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సంఖ్యతో ఏ వైద్యుని వద్దకు వెళ్ళినా ఆరోగ్యానికి సంబంధించిన పూర్తి సమాచారం ఉంటుందని తద్వారా వైద్య సేవలు అందిస్తారన్నారు. కార్పొరేట్ తరహా వైద్య సేవలను ప్రజలకు అంకితభావంతో అందిస్తున్న ఘనత దేశం మొత్తంమీద మన సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా అవసరమైన వారందరికి వైద్య సేవలు అందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య లక్ష్యమని వివరించారు. కార్పొరేట్ ఆసుపత్రిల్లో వైద్య సేవలను జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా అందించడం సంతోషించ దగ్గ విషయమన్నారు. ఇది ఒక విధంగా పేదల పాలిటి ఆరోగ్య రక్షణ కవచం అని ఆయన వివరించారు. అనంతరం, రోగులకు మందుల కిట్లను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎం.పి.పి నండి సోమేశ్వరరావు, జెడ్పీటిసి సభ్యులు మమ్ములూరి వెంకటలక్ష్మి, వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు, ఎస్.కోట మేజర్ పంచాయితీ సర్పంచ్ జి.సంతోషికుమారి, మాజీ సర్పంచులు వెంకటరావు, బుజ్జి, పోతయ్య, గోపాలపల్లి వార్డు మెంబర్ రంధి గణేష్, వీరనారాయణం మాజీ ఎం.పి.టి.సి బోజంకి గోవింద, స్థానిక నాయకులు వేమలి గోవింద, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషుబాబు, పంచాయితీ విస్తరణాధికారి లక్ష్మి, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, పంచాయితీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీ సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర - సీతంపేట : ఐటిడిఎ ఎదుట 25వ రోజు సమ్మె సందర్భంగా కోతాం అంగన్వాడీ హెల్పర్ ఎస్.శిరిష వడదెబ్బకు గురయింది, పాలకులు అంగన్వాడీ కార్యకర్తలని వేదించడం అనాగరిక చర్యలా వుందని, కార్యకర్తలు అవేదన వ్యక్తపరిచారు. అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్ల అమలుకై దృష్టి పెట్టాల్సింది పోయి అంగన్వాడీ ఉద్యోగులను బెదిరింపులకు పాల్పడటం మహిళా ఉద్యోగులను అవమానపరచడమే అవుతుందన్నారు,మా న్యాయమైన డిమాండ్లు పరిష్కారం అయ్యేంత వరకు మా పోరాటం ఆగదు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు ఎ.పార్వతి, ఎ.దర్శమి, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు సురేష్, ఎం.కాంతారావు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏ రాష్ట్రంలో లేని విధంగా సామాజిక పింఛన్లు పెంపు

విశాలాంధ్ర - నెల్లిమర్ల : దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా సామాజిక పింఛన్లు పెంపుదల చేసినట్లు ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడు అన్నారు. నెల్లిమర్ల మండలం, నగర పంచాయతీకి సంబంధించి ప్రభుత్వం పెంచిన రూ 3 వేల మొత్తాన్ని పంపిణీ చేసే కార్యక్రమం నెల్లిమర్ల మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సిఎం జగన్మోహన్ రెడ్డి పింఛను మొత్తాన్ని రూ 3 వేలకు పెంచారన్నారు. దేశంలో అత్యధిక పింఛను మొత్తాన్ని అందజేస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని కొనియాడారు. ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడుతో కలిసి లబ్దిదారులకు పింఛన్లు అందజేశారు. ఎంపీడీఓ జి రామారావు, నగర పంచాయతీ కమిషనర్ పి బాలాజీ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ ధర్మరాజు, ఏపీఎం సత్యనారాయణ, సీఎంఎం గోవిందరావు, ఈవోపీఆర్డీ సింహాద్రి, చైర్ పర్సన్ బంగారు సరోజిని, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ వెంకట కృష్ణారావు, వైస్ ఎంపీపీలు సారిక వైకుంఠం, పతివాడ సత్యనారాయణ, వైసీపీ అధ్యక్షులు చిక్కాల సాంబశివరావు, చనమల్లు వెంకటరమణ, పీఏసీఎస్ అధ్యక్షుడు కోట్ల పైడినాయుడు, కార్పొరేషన్ల డైరెక్టర్లు రేగాన శ్రీనివాసరావు, నౌపడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంక్ పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయండి

విశాలాంధ్ర - కురుపాం : కురుపాంలో ఐటి.డి.ఏ, జిసిసి సంయుక్త ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న పెట్రోల్ బంక్ ను శుక్రవారం ఐటిడి.ఏ పిఓ విష్ణు చరణ్ పరిశీలించారు. ఈ సందర్భ ముగా పిఓ గుత్తేదారు, హిందుస్థాన్ పెట్రోలియం ప్రతినిధులు తో మాట్లా డుతూ పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. పనులు పూర్తి చేసి అప్పగిస్తే ప్రారంభోత్సవం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ జిసిసి. మేనేజర్ మహేంద్ర కుమార్ పాల్గొన్నారు.

25వ డివిజన్‌లో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగరంలోని 25వ డివిజన్ 30వ నెంబర్ సచివాలయ పరిధిలో జరిగిన గడపగడపకు మన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కోలగట్ల వీరభద్ర స్వామి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందిన లబ్ధిదారుల వివరాలతో కూడిన బుక్లెట్ లను అందజేశారు. స్థానికులు ఆమెను ఘనంగా స్వాగతం పలికారు. అనేక చోట్ల మహిళలు హారతులు ఇచ్చి కుంకాలను దిద్దారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి సంక్షేమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృతంలో సాగుతుందన్నారు. ఇందుకు నిదర్శనగా ఇంటింటికి వెళుతుంటే ప్రజల నుండి అందుతున్న అనూహ్య స్పందనే తార్కానమని అన్నారు. దీంతో ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నార న్నారు. మరలా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, శాసనసభ్యులుగా కోలగట్ల వీరభద్రస్వామిని గెలిపించినట్లయితే నగరం మరింత అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ ప్రసాదరావు, వైసిపి నాయకులు బలివాడ కాశీపతిరావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యవసర సరుకుల రవాణా వాహనాన్ని తనిఖీ చేసిన జేసీ

విశాలాంధ్ర - పాచిపెంట : పార్వతిపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు శుక్రవారం నిత్యవసర సరుకులు వాహనాన్నితనిఖీ చేశారు. మండల కేంద్రమైన పాచిపెంట వస్తున్న సందర్భంగా ఆయన ప్రజలకు పంపిణీ చేస్తున్న నిత్యవసర సరుకుల వాహనాన్ని తనిఖీ చేసి నిత్యవసర సరుకులు తీసుకున్న లబ్దారులతో మాట్లాడారు. నిత్యవసర సరుకుల నిర్వాహకులు ఉమా నీ రేషను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పాచిపెంట స్థానికులు కాకుండా ఇతర గ్రామాల నుండి వచ్చినవారు ఎవరైనా రేషన్ తీసుకుంటున్నారా అని నిర్వాహకుల్ని అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రంలో 1850 రేషన్ కార్డులు ఉన్నాయని వేరే మండలాల నుండి సుమారుగా ఒక 50 మంది వరకు రేషన్ తీసు కుంటున్నారని ఆయనకి నిర్వాహకులు ఉమా వివరించారు. ఈయన వెంట మండల తాసిల్దార్ ఎం రాజశేఖర్ ఎంపీడీవో లక్ష్మి కాంత్ పాల్గొన్నారు.

పదవీకాలం పొడిగించినందుకు హర్షం

విశాలాంధ్ర - నెల్లిమర్ల : ప్రభుత్వం తన పదవీకాలం పొడిగించి నందుకు ఏపీ టూరిజం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెండేళ్ల పదవీ కాలంలో రాష్ట్రంలోని పలు పర్యాటక ప్రాంతాలను సందర్శించానన్నారు. అక్కడి సమస్యలపై ప్రభుత్వానికి నివేదించి, పరిష్కారానికి తన వంతు కృషి చేసినట్లు తెలిపారు. జిల్లాలోని రామతీర్థం, తాటిపూడి, చింతపల్లి తదితర ప్రాంతాల అభివృద్ధి విషయాన్ని సంబంధిత అధికారులతో చర్చించినట్లు చెప్పారు. తన పదవీకాలం పొడిగించినందుకు మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్ బాబుకు రేగాన కృతజ్ఞతలు తెలియజేశారు.

స్టాండింగ్ కమిటీ సమావేశం

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం మేయర్ విజయలక్ష్మి అధ్యక్షతన స్టాండింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 28 అంశాలు పొందుపరచగా వాటిలో ఒక్క అంశానికి తప్పా మిగతా 27 అంశాలకు, స్టాండింగ్ కమిటీ సభ్యులు ఆమోదం తెలిపారు.. టెండర్ల ప్రక్రియ ఖరారైన వెంటనే పనులు పూర్తీ చేసే విధంగా చొరవ చూపాలని మేయరు విజయలక్ష్మి, ఫ్లోర్ లీడర్ ఎస్ వి వి రాజేష్ సమావేశాన్ని ఉద్దేశించి అన్నారు.అభివృద్ధి పనుల్లో పూర్తి పర్యవేక్షణ ఉండాలని చెప్పారు. ఈ సమావేశంలో కమిషనర్ ఆర్ శ్రీ రాముల నాయుడు, సహాయ కమిషనర్ ప్రసాద్ రావు, స్టాండింగ్ కమిటీ సభ్యులు పట్నాన పాల్గొన్నారు.

బిసి సామాజిక చైతన్య సభ నువిజయవంతం చేయండి: ఇమంది సుధీర్

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జనవరి 7న జరిగే బీసీ సామాజిక చైతన్య సభను విజయవంతం చేయాలని విజయనగరం అసెంబ్లీ కన్వీనర్ ఇమంది సుధీర్ అన్నారు శుక్రవారం బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి ఓబీసీ అధ్యక్షులు రొంగలి గోపి శ్రీనివాస్ సారథ్యంలో ఈనెల 7న ఆదివారం విశాఖపట్నంలో జరిగే ఉత్తర ఆంధ్ర బిజెపి బిసి సభను విజయవంతం చేయాలని కోరారు.ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వ బిసి వ్యతిరేక విధానాలను నిలదీస్తూ భారతీయ జనతా పార్టీ విశాఖపట్నంలో పెద్ద ఎత్తున బిసి సామాజిక చైతన్య సభను నిర్వహిస్తున్నదని ఈ సభకు ముఖ్య అతిథులుగా ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డా.కె. లక్ష్మణ్ మరియు భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అలాగే రాష్ట్ర వ్యాప్తంగా వివిధ బిసి నాయ కులు, ఓబిసి ప్రజానీకం పాల్గొంటున్నారని తెలిపారు. బిసి సమాజం నుండి వచ్చిన భారత ప్రధాని నరేంద్రమోదీ ని ఆదర్శంగా తీసుకుని బిసి ల ఆత్మగౌరవం కోసం బిజెపి బీసీలకు అండగా నిలిచినదని, బిసిలకు పెద్దపీట వేస్తుందని, బీసీలకు రాజ్యాధికారం ఇచ్చిన పార్టీ బిజెపి అని బీసీలకు వివిధ సంక్షేమ పథకాలు అందిస్తున్న పార్టీ బిజెపి అని కావున విజయనగరం ప్రజలందరూ భారతీయ జనతా పార్టీ కి అండగా నిలిచి ఆంధ్రప్రదేశ్ ని అభివృద్ధి చేసుకోవాలని, తద్వారా బిజెపిని బలోపేతం చేసుకునే తీరుగా బిసి సామాజిక చైతన్య సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మూల భూషణ్ అప్పారావు దొర, గొలగన రమేష్ యాదవ్, గుంటు బోయిన కూర్మారావు, గిడిజాల ఆదినారాయణ, వానపల్లి రాంబాబు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సామర్థ్యాల పెంపునకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రుక్మాంగదయ్య

విశాలాంధ్ర - గుమ్మలక్ష్మీపురం : మార్చి నెలలో నిర్వహించనున్న పదవ తరగతి విద్యార్థులకు సామర్థ్యాలు, ఒకాబులరీ ల పెంపు కోసం ప్రతి సబ్జెక్టు ఉపాధ్యాయులు కృషి చేయాల్సిన అవసరం ఉందని పార్వతీపురం మన్యం జిల్లా గిరిజన సంక్షేమ సాధికారిక అధికారి ఎం.రుక్మాంగదయ్య తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక వైటిసిలో సబ్జెక్టు ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పదో తరగతి విద్యార్థులకు ఇప్పటి నుంచే 60 రోజుల ప్రణాళికలో భాగంగా సామర్థ్యాలను పెంపొందించి పరీక్షలకు సన్నద్ధం చేయాలని అన్నారు. ప్రతి సబ్జెక్టు పైన అవగాహన మేరకు ముందుకు నడిపించేలా బోధన ఉండాలని అన్నారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు సబ్జెక్టు పై సీవృత్తిని చేసి పరీక్షలకు సన్నద్ధం చేయాలని కోరారు. ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యాభివృద్ధికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏ విద్యార్థి కైనా పాఠ్యాంశాలలో సందేహాలు రాకుండా నివృత్తి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. పాఠశాల అయిన తర్వాత గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో స్టడీ అవర్స్ ను ఏర్పాటు చేసి ప్రత్యేక తరగతులను బోధించాలని అన్నారు. ఈయన వెంట గుమ్మలక్ష్మీపురం, కురుపాం ఏ టి డబ్ల్యూ ఓ లు సురేష్ కుమార్, చంద్రబాబు నాయుడు, జిఎంవలస, కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాలకు చెందిన సబ్జెక్టు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న మహిళను, బిడ్డను డోలీలో మోసుకొచ్చిన గిరిజనులు

రోడ్డు సౌకర్యం కల్పించి డోలీ మోతలు తప్పించాలని వినతి

విశాలాంధ్ర - శృంగవరపుకోట : అనారోగ్యంతో బాధపడుతున్న గిరిజన మహిళ గంగమ్మ, చంటి బిడ్డను డోలీ సాయంతో కొండ మీద నుండి కిందకు దించి మైదాన ప్రాంతంలోని ఆసుపత్రికి గిరిజనులు తరలించారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు జె.గౌరీష్, ఆర్.శివ, గంగులు, రాము తదితరులు మాట్లాడుతూ శృంగవరపుకోట మండలం, మూల బొడ్డవర పంచాయతీ, సిట్టంపాడు గ్రామానికి చెందిన మాదల గంగమ్మ, భర్త గంగులు సహాయంతో తీవ్ర అనారోగ్యానికి గురైన గంగమ్మ, తన చంటి బిడ్డను ఇలా డోలి మార్గంలో వైద్యం కోసం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇటీవల తమ ప్రాంతంలో పర్యటించిన ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సిట్టంపాడు గిరిజన గ్రామానికి రోడ్డు వేస్తామని మాట ఇచ్చారని, ఇప్పటికైనా ఆ హామీని నెరవేర్చాలని గిరిజనులు, ఆదివాసీ నేతలు కోరారు. ఇక ప్రాంత నేతలతో పాటు అధికారులు రోడ్డు వేస్తారేమో అని కళ్ళు కాయలు కాసేలా చూసినా ఫలితం లేదన్నారు. కొండమీద గిరిజన ప్రాంతాల్లో ఎవరికైనా సుస్తీ చేస్తే డోలీ మోతతో కిందకు దించడం, పరిస్థితి విషమిస్తే మరణించడమే గతిగా మారుతోందని గిరిజనులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి సిట్టింపాడు గ్రామానికి రహదారి ఏర్పాటు చేసి డోలి కష్టాలు తీర్చాలని గిరిజనులు, ఆదివాసి గిరిజన సంఘ నాయకులు కోరుతున్నారు.

దేశంలో మూడు వేల పెన్షన్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం : ఎమ్మెల్యే శంబంగి

విశాలాంధ్ర తెర్లాం : బాడంగి : దేశంలోనే ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రమే వైసీపీ ప్రభుత్వం మూడు వేల రూపాయలు పెన్షన్ అందిస్తుందని బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు పేర్కొన్నారు.శుక్రవారం బాడంగి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒకసారి మాట ఇస్తే కచ్చితంగా నిలబెట్టుకుంటారని, పింఛన్లు దశల వారిగా పెంచుతూ 3,000 రూపాయలు పెంచుతానని చెప్పి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని తద్వారా అవ్వాతాతలంటే సీఎం జగన్మోహన్ రెడ్డి గారికి ఎంత అభిమానమో తెలుస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు 66.34 లక్షల మందికి 1,968 కోట్ల రుపాయలతో 2,250 నుంచి క్రమం తప్పకుండ 3,000 రూపాయలు వరకు పెంచుతూ పెన్షన్లు ఇచ్చారని తెలిపారు. గతంలో చంద్రబాబు నాయుడు 400 కోట్ల ఖర్చుతో 39 లక్షల మందికి 1000 రూపాయల పెన్షన్లు ఇచ్చేవారని గత పాలనకు, జగన్ పాలనకు ఉన్నా తేడాను ప్రజలు గమనించి రాబోయే 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌కి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోగి గౌరి,జడ్పీటీసీ పెద్దింటి రామారావు, వైస్ ఎంపీపీ బొమ్మినాయని రమేశ్, మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మినాయని వెంకట నాయుడు, ఎంపీపీ ప్రతినిధి తెంటు మధు,జెసిఎస్ కన్వీనర్ మరిపి శంకర్రావు, మండల యువజన అధ్యక్షుడు వంగపండు రమేష్, ఎంపీడీఓ శంబంగి రామకృష్ణ, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఊరు ముందరే ఇంత చెత్తా

విశాలాంధ్ర - పార్వతీపురం రూరల్ : మండలంలో గల సంగంవలస గ్రామంలో డంప్ యార్డ్ ను తలపించే విధంగా చెత్త పేరుకుపోయింది వివరాల్లోకి వెళితే సంఘం వలస గ్రామం కూరకుల వీధికి వెళ్లే ముందర రైస్ మిల్లుకు దగ్గరగా పార్వతీపురం వెళ్లే ప్రధాన రహదారిపై చెత్త కుప్పలా పేరుకుపోయింది ఊర్లో జరుగుతున్న ఫంక్షన్లు పెళ్లిళ్లు మరియు ఇంటి దగ్గర ఊడ్చిన చెత్తను తీసుకొచ్చి పోయడం వల్లే ఇంతలా చెత్తకు పేరుకుపోయిందని పలువురుఅభిప్రాయపడుతున్నారు సంఘం వలస గ్రామం ఆయుర్వేదానికి నిలయమై ఉన్నదని పరిసర గ్రామ ప్రజలే కాకుండా వివిధ రాష్ట్రాల నుంచి అనారోగ్య సమస్యలతో ఇక్కడికి వస్తున్నారని గ్రామం ముందర ఇలా ఉంటే చెడు అభిప్రాయం ఏర్పడే అవకాశం ఉన్నదని సంబంధిత అధికారులు ఇక్కడ చెత్త వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్ : శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీ మురళీకృష్ణ స్వామి వారికి ధనుర్మాస ఉత్సవాలు కడువైభముగా జరుగు తున్నాయి. శుక్రవారం స్వామి వారికి 'తిరుప్పావడ సేవ' అనగా స్వామివారిని డ్రై ఫ్రూట్స్, పులిహెూర, పూలదండలు అలంకరణతో ఏడుకొండల స్వామి వారిని కొలువు దీర్చారు. కన్నుల వైభవంగా వేదమంత్రాల సాక్షిగా పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం అధ్యక్షుడు నారాయణమ్ శ్రీనివాస్, నీరజా దంపతులు, కుమ్మరిగుంట శ్రీనివాసరావు, అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

దేశంలోనే అత్యధికంగా 3000 రూపాయల పెన్షన్ను అందిస్తున్న ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డిదే

జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను)

విశాలాంధ్ర - చీపురుపల్లి : ఈరోజు చీపురుపల్లి మండలం అలజంగి గ్రామంలో వైఎస్ఆర్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న విజయనగరం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీశ్రీ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) వైఎస్ఆర్ పెన్షన్ కనుక కార్యక్రమంలో భాగంగా 2,750 నుంచి 3000 పెన్షన్ పెంచిన మొత్తాన్ని వారికి అందజేసి గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు వారికి రాసిన సందేశాన్ని చదివి వినిపించి వారి స్పందనని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీమతి ఇప్పిలి వెంకట నరసమ్మ, జడ్పిటిసి వలిరెడ్డి శిరీష, మండల నాయకులు ఇప్పిలి అనంత్, వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడు, బెల్లాన వంశీ, వైస్ ఎంపీపీలు, మండలంలో గల సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - పార్వతీపురం మన్యం జిల్లా, గుమ్మ లక్ష్మీపురం : గుమ్మలక్ష్మీపురం స్థానిక గ్రామ సచి వాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం రెండో విడతలో భాగంగా మెడికల్ క్యాంపు నిర్వహించ బడింది. ఈ కార్యక్రమం స్థానిక సర్పంచ్ బొత్తాడా గౌరీ శంకర్రావు ఆధ్వర్యంలో ఎంపీపీ దీన మయ్య రిబ్బన్ కట్ చేసి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. సచివాలయం సిబ్బం ది వాలంటీర్ల ముందస్తు సర్వేలు సమాచారంతో వైద్య శిబిరంలో రోగులు బార్లు తీరారు. వీరికి వైద్య సిబ్బంది బిపి, షుగర్ తదితర ప్రాథమిక పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో సాల్మన్ రాజు, ఎంపీపీ దీనమయ్య, వైస్ ఎంపీపీ శేఖర్, స్థానిక సర్పంచ్ బత్తాడ గౌరీ శంకర్రావు, గోరిశెట్టి గిరి బాబు పర్యవేక్షించారు. ప్రత్యేక జనరల్ వైద్య నిపుణులు అభిలాష్, శేషగిరి, కోటేశ్వరరావు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది, వాలంటీర్లు రోగులకు సేవలు అందించారు.

రూ.3000 పింఛన్ పంపిణీ

విశాలాంధ్ర - తెర్లాం : మండలంలో కూనాయవలస, తెర్లాం, గంగన్నపాడు, రాజీపేట గ్రామ పంచాయతీలలో నూతన మరియు పెంచిన పింఛనుల పంపిణీలలో పాల్గొన్న ఎంపీపీ ఎన్. ఉమాలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు, మండలంలో గల వివిధ గ్రామ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీ లు పాల్గొన్నారు.